జ్యోతిరావ్ పూలే సేవలు చిరస్మరణీయం

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో మంగళవారం మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేశంలో కుల వివక్షత నిర్మూలనకు, స్త్రీల విద్యకోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

- సాక్షినెట్‌వర్క్


కోదాడ : పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, తదితరులు


హుజూర్‌నగర్ : జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన, సిబ్బంది


హుజూర్‌నగర్ : చింతలపాలెంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ తదితరులు


మేళ్లచెరువు : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


చిలుకూరు : తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ ప్రశాంతి, ఎంపీడీఓ


కోదాడఅర్బన్ : జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


గరిడేపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ సుజాత తదితరులు


కోదాడరూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ కవిత


హుజూర్‌నగర్‌రూరల్ : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ


నడిగూడెంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు


నేరేడుచర్ల : జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ జయబాబు తదితరులు


మఠంపల్లిలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, ఎంపీఓ తదితరులు


కోదాడ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


హుజూర్‌నగర్ : నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు జేవీఆర్ తదితరులు

క్లుప్తంగా

ఆలయ హుండీ లెక్కింపు


హుండీ లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయ హుండీని మంగళవారం దేవాదాయ శాఖ మిర్యాలగూడ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఈ.రమేష్, ఆలయ కార్యానిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు సమక్షంలో లెక్కించారు. 2022 నుంచి 2023 ఏప్రిల్ 10వతేదీ వరకు హుండీ ఆదాయం రూ.10,1,207ల ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. లెక్కింపులో ఆలయ చైర్మన్ గండు సైదులు, షేక్ అలీపాషా, సురభి కుషేలు, సైదులు, వెంకట్, ఆలయ సిబ్బంది, యరగాని కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ


విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న సైదులు

మునగాల : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న అనాథ విద్యార్థులకు మండలంలోని తాడువాయి గ్రామంలో గోపాలమిత్రగా విధులు నిర్వర్తిస్తున్న మాతంగి సైదులు మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భవిష్యత్‌లో మరింత సహాకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం


పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీ పరిధిలోని గోవిందాపురంలో రూ.8లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనరవి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చెర్మన్ జక్కుల నాగేశ్వరావు, కౌన్సిలర్లు బొల్లెద్దు ధనమ్మ జైలు, కారింగుల వెంకటేశ్వర్లు, నాయకులు వెంకన్న, నాగేంద్ర, రాజేష్, కిషోర్, గురుస్వామి పాల్గొన్నారు.

సీఐగా వీరరాఘవులు బాధ్యతల స్వీకరణ



మునగాల : మండల నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వీరరాఘవులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న పి.ఆంజనేయులు కోదాడటౌన్‌కు బదిలీపై వెళ్లారు. దీంతో బదిలీపై వెళ్తున్న సీఐ ఆంజనేయులు, బదిలీపై వచ్చిన సీఐ వీరరాఘవులును పలువురు బీఆర్ఎస్ నాయకులు పూలమాల, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చింతకాయల ఉపేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మండల నాయకులు కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాస్, తొగరు సీతారాములు, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, వీరబాబు, నరసింహారావు, శ్రీనివాస్, మునగాల, నడిగూడెం మండలాల ఎస్ఐలు పి.లోకేష్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నకుమారికి డాక్టరేట్



మునగాల : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న జంపాల ప్రసన్నకుమారి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి మంగళవారం డాక్టరేట్ పొందారు. జంతుశాస్త్ర అంశమైన కోడిలో వచ్చే నెమటోడ్ పరాన్నజీవి సంక్రమణను నివారించడానికి రసాయన మందులకు బదులుగా మూలికవాడకం అనే అంశంపై ప్రొఫెసర్ డా.జి.వై.భార్గవి పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. దీంతో ప్రసన్నకుమారిని పాఠశాల ప్రిన్సిపాల్ మద్దూరి సాయి ఈశ్వరి, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కాసాని నాగేశ్వరరావు, మేకల మధుబాబు అభినందించారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

మునగాల : మండల కేంద్రంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఆర్ఎంపీ చంద్రమౌళి ముస్లింలకు మంగళవారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ప్రతి యేటా తాను రంజాన్ మాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు గ్రామపెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

శశిధర్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో..

నడిగూడెం : మండల పరిధిలోని వల్లాపురంలో కస్మంతరెడ్డి, శశిధర్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ముస్లింలకు మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి లింగారెడ్డి, కాసాని వెంకన్న, కొండా ఉపేందర్, దున్నా ప్రవీణ్ కుమార్, జానిమియా, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యపై పోరాటం


టీ సేవ్ లోగోను ఆవిష్కరిస్తున్న జేవీఆర్

హుజూర్‌నగర్ : రాష్ట్రంలోని ప్రతిపక్షాలను కలుపుకుని నిరుద్యోగ సమస్యలపై పోరాటం ఉధృతం చేయనున్నట్లు వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ జల్లేపల్లి వెంకటేశ్వర్లు (జేవీఆర్) అన్నారు. మంగళవారం టీ- సేవ్ (తెలంగాణ స్టూడెంట్స్ యాక్షన్ ఫర్ వెకెన్సీస్ ఎంప్లాయిమెంట్) లోగోను పట్టణంలోని ఆపార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకోని టీ-సేవ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలు, పేపర్‌లీకేజీ ఘటనపై తమ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. దీనిలో భాగంగా వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల ఆధ్వర్యంలో ఈనెల 17న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు దగ్గర 48గంటల నిరాహారదీక్ష చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు మర్రి యశోద, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు రామిశెట్టి మురళీ, పట్టణ ప్రధాన కార్యదర్శులు దేవరం రామకృష్ణారెడ్డి, తమ్మిశెట్టి సునీత, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు మర్రి రవీందర్‌రెడ్డి, రవి, శ్రీను, వెంకట్‌రెడ్డి, నాయకులు కోటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుటుంబాలకు చేయూత

నేరేడుచర్ల : మండలంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓజో ఫౌండేషన్ చైర్మ న్ పిల్లుట్ల రఘు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వైకుంఠపురంలో 7పేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న, సభ్యులు నాగరాజు, హనుమంతు, సైదాచారి, రామలింగయ్య, భిక్షం, అంతయ్య, రాకేష్, ఉప్పలయ్య తదితరులున్నారు.

ముగిసిన తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు


పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద ఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో వేణుగోపాలస్వామి రుక్మిణి సత్యభామ సమేత తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, బాలబోగం, తీర్థప్రసాద గోష్ఠి, ఆరగింపు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి మెడలో ఉన్న పుష్పాన్ని వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో స్వామివారి పుష్పాన్ని గ్రామానికి చెందిన కొత్తా శ్రీనివాస్‌గుప్త శైలజ దంపతులు వేలంలో రూ.18వేల 116లకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, ధర్మకర్తలు సురభి కుషల్, పవన్‌కుమార్, గురవయ్య, అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మట్టపల్లి, అంజమ్మ, రామస్వామిగౌడ్, కిరణ్‌గౌడ్, లింగయ్య, ఉపేందర్, రమేష్‌గౌడ్, అర్చకులు ముడుంబై శ్రీనివాసాచార్యులు, అనంత సింగాచార్యులు, శేషాచార్యులు, అనంతచార్యులు, సప్తగిరిచార్యులు, మధుసూదనాచార్యులు, మనోహరాచార్యులు, హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్యాకేజీలను సద్వినియోగం చేసుకోవాలి


మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి

అనంతగిరి : ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించే ప్రత్యేక సర్వీస్ ప్యాకేజీలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అసంక్రమిత వ్యాధుల జిల్లా అధికారి కల్యాణ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆస్పత్రుల్లో ఎనిమిది రకాల ప్రత్యేక సర్వీసు ప్యాకేజీలతో మహిళల కోసమే ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 57రకాల ఉచిత రక్త, మూత్రపరీక్షలు నిర్వహించి 24గంటల లోపు ఫలితాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మహిళలకు కావాల్సిన వైద్య సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి మంగళవారం ఈ కార్యక్రమంలో మహిళలకు సందేహాలను నివృత్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధా, మహేశ్వరి, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సన్మానం

హుజూర్‌నగర్ : రాష్ట్ర బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన పల్లె నాగేశ్వరరావుకు పట్టణంలోని కోర్టు ఆవరణలో హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆత్మీయ సన్మానం చేయనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంమిరెడ్డి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కులవృత్తులను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

కోదాడరూరల్ : రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహించేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతుందని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రెండో విడత గొర్రెల పంపిణీపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. రెండో విడతలో గ్రామాల్లో అర్హులైన యాదవులందరికి గొర్రెలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎ ంపీడీఓ శ్రీవిజయ, వైస్‌ఎంపీపీ మల్లెల రాణి, ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావు, పశువైద్యాధికారి నాగేంద్రబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చిలుకూరు : రెండో విడతలో గొర్రెలు పొందే లబ్ధిదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రెండో విడత గొర్రెల పంపిణీ పథకంపై పలువురు లబ్ధిదారులు, గొర్రెల పెంపకందారుల సంఘం సభ్యులకు నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గొర్రెల పంపిణీ పథకాన్ని ఉపయోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడవద్దన్నారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు జానిమియా, తహసీల్దార్ రాజేశ్వరీ, ఎంపీడీఓ ఈదయ్య, పశువైద్యాధికారి వీరారెడ్డి, ఎంపీఓ పాండుయాదవ్, గొర్రెల పెంపకందారులు తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎం.యర్రయ్య, పశువైద్యాధికారులు బి.అఖిల, ఎం.రవికుమార్, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కె.వెంకటరెడ్డి అన్నారు. చింతలపాలెం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం రెండో విడత గొర్రెల పంపిణీపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ జె.శ్రీనివాసరెడ్డి, పశు వైద్యాధికారులు, రమేష్, మధు, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై ఎంపీపీ పార్వతీకొండానాయక్ అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, పశువైద్యాధికారి పాల్గొన్నారు.

జీవాల పెంపకందారులు ఆర్థికంగా బలపడాలి

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అందించే గొర్రెల పంపిణీతో జీవాల పెంపకందారులు ఆర్థికంగా బలపడాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గొర్రెల లబ్ధిదారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో తహసీల్దార్ వజ్రాల జయశ్రీ,, ఎంపీడీఓ శాంతకుమారి, ఎంపీఓ లావణ్య, మండల పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు, కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


చిలుకూరు : మాట్లాడుతున్న ఎంపీపీ ప్రశాంతి


కోదాడరూరల్ : మాట్లాడుతున్న ఎంపీపీ కవిత


మఠంపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ పార్వతి


హుజూర్‌నగర్ : చింతలపాలెంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటరెడ్డి


నడిగూడెంలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతి


హుజూర్‌నగర్‌రూరల్ : మాట్లాడుతున్న ఎంపీపీ

రైతు వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అమరవరంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 88వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సీపీఎం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాన్ని విడనాడాలని, రైతుల మోటార్లకు మీటర్లు పెట్టే ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ సెంటర్లు ప్రారంభించి పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తెనే బాలసైదులు, వెంకన్న, సుందరయ్య, ప్రభాకర్, నాగయ్య, వీరస్వామి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మేళ్లచెరువు : కేంద్రంలోని రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో అఖిలభారత కిసాన్ సభ (ఏఐకేఎస్) వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సైదులు, ఆదినారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి బాదే నర్సయ్య అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తుండటంతో ప్రజా నాట్యమండలి కళాకారులు 'ప్రపంచ కార్మికులారా ఏకంకాండి' అంటూ ఆటా-పాటలతో మంగళవారం మండలంలోని కీతవారిగూడెంలో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కళాకారులు జ్యోతి, జానకి, బుర్రయ్య, మంగ, నాగమణి, కాశమ్మ, సాయి తదితరులున్నారు.

మునగాల : మండలంలోని నర్సింహులగూడెంలో అఖిల భారత రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు జెండావిష్కరణ చేసి అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మండవ వెంకటాద్రి, సొంపంగు గురువులు, నందిపాటి వెంకయ్య, జూలకంటి కొండారెడ్డి, జూలకంటి విజయలక్ష్మి, పిడమర్తి అబ్రహాం, ఈదయ్య, అచ్చయ్య, డానియల్, కోట వెంకన్న, పోకల వెంకన్న, సందీప్, గోపి పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని అఖిల భారత రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను సంఘం నాయకుడు శాగంరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పాండునాయక్, బాలునాయక్, రాము, వినోద్ నాయక్, పొదిల సైదులు, కంటు కోటయ్య, చల్లా లింగయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌రూరల్ : ఏఐకేఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న హుస్సేన్


మఠంపల్లిలో రైతు సంఘం జెండా ఆవిష్కరిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి


మునగాల : నర్సింహులగూడెంలో మాట్లాడుతున్న బుర్రి శ్రీరాములు

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


నడిగూడెం : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతి

నడిగూడెం : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. మంగళవారం స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించకుండానే నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బాణాల కవిత, సహకార సంఘం చైర్మన్ పుట్టా రమేష్, తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి ఎం.రాజగోపాలరావు, స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, ఉపసర్పంచ్ నసీమా, పాలకవర్గం పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు..

హుజూర్‌నగర్ : పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉన్నట్లు చైర్మన్ యరగాని శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం పట్టణంలో హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వరికోతలు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో బుధవారం ఒక కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. సమావేశంలో వైస్‌చైర్మన్ కంచర్ల మధుసూదన్‌రెడ్డి, సీతఓట నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కోదాడఅర్బన్ : సూర్యాపేట పట్టణంలో అఖిల భాతర రైతు కూలీ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఈనెల 24, 25తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్‌కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలో సమావేశ పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, ఉదయగిరి, కనకరావు, నాగయ్య, వెంకటేశ్వర్లు, నర్సింహారావు, దూదియా, వెంకన్న, సైదులు, శ్రీను పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

మఠంపల్లి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో వారం రోజులుగా విద్యార్థులు ప్యూరీఫైడ్ వాటర్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక నాయకులు ఎంఈఓ చత్రునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పోతబత్తిని శ్రీనివాస్, రసీమియా, హుస్సేన్ తదితరులున్నారు.